క్లుప్తంగా

కఠిన చట్టాలు తీసుకురావాలి

మణుగూరురూరల్: మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్జయిని వీధుల్లో ఓ బాలికపై జరిగిన అత్యాచార ఘటన మానవత్వానికి మాయని మచ్చ అని జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మందాడి సంజీవరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణిపూర్‌లో జరుగుతున్న సామూహిక అత్యాచారాలు మరువకముందే మధ్యప్రదేశ్‌లో 12ఏళ్ల బాలిక అత్యాచారానికి గురై ఉజ్జయిని వీధుల్లో రక్తమోడుతూ సాయం కోరడం తీవ్ర బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని, నిందితులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాలను కోరారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

భద్రాచలంఅర్బన్: మిలాదున్ నబీ సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యాన పట్టణంలోని సరోజిని వృద్ధాశ్రమంలో గురువారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యుడు మస్తాన్ మాట్లాడుతూ.. మానవులంతా ఒక్కటేనని ప్రవక్త చాటి చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో మస్తాన్, ఉస్మాన్, ఇమామ్, ఖయ్యూం పాషా, జానీ, జావీద్, ఇలాహి బాక్షి, పాషా, మహబూబ్, నవాబ్, మామిళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సామినేనికి సన్మానం



ఉదయభానుకు భద్రాద్రి రామయ్య జ్ఞాపికను అందిస్తున్న రోశిరెడ్డి

బూర్గంపాడు: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియమితులైన జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభానును భద్రాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు యడమకంటి రోశిరెడ్డి సన్మానించారు. గురువారం ఆయనను కలసిన రోశిరెడ్డి.. భద్రాద్రి రామయ్య చిత్రపటాలు, పట్టువస్త్రాలు, తలంబ్రాలు, లడ్డు ప్రసాదాలను అందించారు. భద్రాద్రి రామయ్య దర్శనానికి రావాలని ఆయనను ఆహ్వానించారు.

అప్రమత్తతతోనే వ్యాధులకు దూరం

చర్లరూరల్: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో డెంగీ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు వైద్యాధికారి శ్రీధర్ సూచించారు. మండలంలోని లక్ష్మీకాలనీలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశాక డాక్టర్ శ్రీధర్ పలు సూచనలు చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఎ.ముత్యాలరావు, హన్మంతు, వేణుగోపాలకృష్ణ, ప్రసాద్, శిరీష, రమ్య, గీత, నర్సింహారావు పాల్గొన్నారు.

మొండికుంట లడ్డూ రూ.లక్ష



కేశవస్వామి నాయుడుకు లడ్డూ అందిస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో రామాలయం సెంటర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోనే ఎంతో ప్రత్యేకత కలిగిన గణపతి లడ్డూను గురువారం వేలంపాట నిర్వహించారు. గ్రామంలో నివాసం ఉంటున్న నీరుకొండ కేశవస్వామి నాయుడు 54 కేజీలున్న లడ్డూను రూ.1,02,000కు కైవసం చేసుకున్నారు. కేశవస్వామి నాయుడును మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు.

పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలి

భద్రాచలంఅర్బన్: పట్టణంలో పలువురు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నందున పారిశుద్ధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ కోరారు. ఈసందర్భంగా గురువారం గ్రామ పంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని, ప్రతీ కాలనీలో బ్లీచింగ్ చల్లించి ఫాగింగ్ చేయించాలన్నారు. నాయకులు మారెడ్డి శివాజీ, బత్తుల నరసింహులు, మీసాల భాస్కరరావు, ఎస్ఎస్.నాయుడు, శోభన్, యువజన నాయకులు కొలిపాక శివ, గణేష్ పాల్గొన్నారు.

‘ఆధార్’ వద్ద పడిగాపులు..!

- మొబైల్ లింక్ కోసం జనం క్యూ
- ఇతర మండలాల ప్రజలతో రద్దీ
- సాయంత్రం వరకు అక్కడే అగచాట్లు
- ప్రత్యామ్నాయం చూపడంలో అధికారులు విఫలం



ఆధార్ కేంద్రం తెరవక ముందే ఉదయం క్యూలో ఉన్న ప్రజలు



పిల్లాపాపలతో సాయంత్రం వరకు వేచి చూస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: పట్టణంతో పాటు మండలానికి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆధార్ కేంద్రం ఒక్కటే ఉండటంతో మణుగూరులోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని 20 వార్డులు, మండలంలోని 14 పంచాయతీలతో పాటు అశ్వాపురం, పినపాక మండలాల్లోని కొందరు ప్రజలు ఇక్కడ ఆధార్ కేంద్రం పైనే ఆధారపడుతున్నారు. ఎస్‌బీఐలోని ఆధార్ కేంద్రం సాంకేతిక సమస్యలు వస్తుండటంతో ప్రభుత్వ పథకాలు, పుట్టిన తేదీ, చిరునామా మార్పు, ఆధార్ కార్డుకు మొబైల్ లింక్‌ల కోసం ప్రభుత్వ ఆధార్ కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారు. గతంలో ప్రైవేట్ మీసేవ కేంద్రాలకు ఉన్న యూసీఎల్ ఆప్షన్‌ను తొలిగించడంతో ప్రభుత్వ ఆధార్ కేంద్రానికి ఉదయం వస్తే సాయంత్రం దాకా కూలీ పనులు, డ్యూటీలు వదులుకుని పిల్లలతో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉందని దినసరి కూలీలు, ప్రజలు, కార్మికులు వాపోతున్నారు.

అత్యధికులు మొబైల్ నంబర్ లింకు కోసమే..

గతంలో సీఎస్‌సీ సెంటర్లలో యూసీఎల్(అప్‌డేట్ క్లయింట్ లైట్) ఆప్షన్ ద్వారా ఆధార్ కార్డులో పేరులో మార్పులు చేర్పులతో పాటు, ఆధార్ మొబైల్ నంబర్ అనుసంధానం చేసే అవకాశం ఉన్నప్పటికీ కొద్ది రోజుల క్రితం దానిని తొలిగించారు. అయితే ఆన్‌లైన్‌లో చిరునామా మార్పుకు డాక్యుమెంట్ అప్లోడ్ చేయడానికి ఆధార్‌కార్డు మొబైల్ అనుసంధానం తప్పనిసరి కావడంతో సీఎస్‌సీ సెంటర్లకు అవకాశం తొలిగించడంతో ప్రభుత్వ ఆధార్ కేంద్రంపైనే ఆధారపడాల్సి వస్తోంది. అశ్వాపురం, పినపాక మండలాల ప్రజలు కూడా ఇక్కడికే వస్తుండటంతో రద్దీ పెరిగింది. దీంతో సమస్య మరింత జఠిలంగా మారి మొబైల్ లింక్ కోసమే ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి పట్టణానికి ఒకే ప్రభుత్వ ఆధార్ కేంద్రం ఉండటంతో పాటు ఎస్‌బీఐలోని ఆధార్ కేంద్రంలో తరచూ సాంకేతిక లోపం వస్తుందని ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్నా, దరఖాస్తు చేసుకోవాలన్నా ప్రభుత్వ ఆధార్ సెంటర్ వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి నిలబడినా ఒక్కోసారి సర్వర్ సమస్య తలెత్తితే వెనుదిరిగి మరోరోజు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు వాపోతున్నారు. సీఎస్‌సీ సెంటర్లకు ఆధార్‌కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేసే ఆప్షన్ అయినా ఇచ్చి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉదయం నుంచి ఇక్కడే..

ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ లింక్ కోసం ఉదయం వచ్చి క్యూలో నిలబడితే సాయంత్రం వరకు సమయం పట్టింది. రెండు రోజులుగా వస్తున్నా జనాల రద్దీ తగ్గడం లేదు. ఉదయం వచ్చి సాయంత్రం దాకా క్యూలో ఉంటే మొబైల్ నంబర్‌కు అనుసంధానం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలి.

– బానోత్ లక్ష్మణ్, మణుగూరు

రెండు రోజుల నుంచి ఎదురుచూపులు

ఆధార్ అప్‌డేట్ కోసం మూడు రోజులుగా వస్తున్నా. ఈ రోజు ఉదయం 7 గంటలకు వచ్చా 12 అయినా గది దగ్గరికి పోలేదు. మా మండలంలో ఆధార్ కేంద్రం పనిచేయడం లేదని ఇక్కడికి వస్తే పెద్ద క్యూ ఉంది. ఇంకో కేంద్రాన్ని అయినా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

– సాగర్, అశ్వాపురం మండలం

వినాయకుడికి వీడ్కోలు

తొమ్మిది రోజుల పాటు నియమనిష్టలతో పూజలందుకున్న బొజ్జ గణపయ్యను పలు ప్రాంతాల వాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో గురువారం నిమజ్జనం చేశారు. కోలాటాలు, డోలీ చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ.. రంగులు చల్లుకుంటూ, టపాసులు కాల్చుతూ.. శోభాయాత్రలు నిర్వహించారు. యువత కోలాహలం నడుమ గ్రామాలు, వీధుల్లో ఊరేగించారు. ఈ సమయంలో ప్రసాదాలను పంచారు. అనంతరం అందుబాటులో ఉన్న చెరువులు, ఇతర నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



చర్ల: నిమజ్జనోత్సవానికి తరలుతున్న గణనాథుడు, నృత్యాలు చేస్తున్న యువత



అశ్వారావుపేటరూరల్: ఊరేగింపులో దేవుళ్ల వేషధారణలో కళాకారులు



గుండాల: ఆళ్లపల్లిలో నిమజ్జనానికి సిద్ధమైన వినాయకుడితో భక్తులు



ములకలపల్లి: శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

పన్నులు చెల్లించేలా చర్యలు చేపట్టాలి

అశ్వాపురం: అశ్వాపురం గ్రామ పంచాయతీకి మణుగూరు భారజల కర్మాగారం యాజమాన్యం 20 ఏళ్లుగా చెల్లిస్తున్న పన్నులు యథావిధిగా చెల్లించేలా జిల్లా కలెక్టర్, డీపీఓ చర్యలు చేపట్టాలని సర్పంచ్ బాణోత్ శారద కోరారు. గురువారం అశ్వాపురంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

అశ్వాపురం గ్రామ పంచాయతీకి గౌతమీనగర్ కాలనీ నివాసాలకు సంబంధించి పన్నులు భారజల కర్మాగారం వారు రాజ్యాంగం ప్రకారం తమకు అన్ని రకాల పన్నుల మినహాయింపు ఉంటుందని లేఖ రాశారన్నారు. కానీ తమకు సమీపంలో ఉన్న సింగరేణి బొగ్గు గనుల యాజమాన్యం, ఐటీసీ పేపర్ బోర్డు, బీటీపీఎస్ యాజమాన్యాలు కోట్ల రూపాయాల్లో పన్నులు చెల్లిస్తూ వారు ఉంటున్న గ్రామాల్లో అన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీపీఓ స్పందించి భారజల కర్మాగారం యాజమాన్యం పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

భగత్‌సింగ్ పోరాటమే స్ఫూర్తి



భద్రాచలంఅర్బన్: భగత్‌సింగ్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

భద్రాచలంఅర్బన్: దేశ స్వాతంత్రం కోసం ఉరికంభం ఎక్కిన భగత్‌సింగ్ పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి గురువారం నాయకులు నివాళులర్పించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. మత రాజకీయాల ఆధారంగా పాలన సాగిస్తున్న బీజేపీ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు ఎంబీ.నర్సారెడ్డి, బి.వెంకటరెడ్డి, యు.జ్యోతి, జి.లక్ష్మీకాంత్, ఎన్.నాగరాజు, కె.సత్య, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక భగత్ సింగ్ సెంటర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. పార్టీ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, సోమాని రమేష్, పి.మహేష్, గంధం ఆనంద్, టి.హరి, వంశి, నందికోల వెంకన్న, బి.అశోక్, చిన్ని, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

1న నవోదయ మోడల్ పరీక్ష

బూర్గంపాడు: సారపాకలోని బ్రిలియంట్ స్కూల్‌లో అక్టోబర్ 1వ తేదీన నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ బి.నాగేశ్వరరావు తెలిపారు. గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడిస్తూ.. ఆదివారం సారపాక బ్రిలియంట్ స్కూల్‌లో నిర్వహించనున్న నవోదయ మోడల్ పరీక్షలో మెంటల్ ఎబిలిటి, మాథ్స్, లాంగ్వేజ్‌పై ప్రశ్నలుంటాయని తెలిపారు. విద్యార్థులు ఈ మోడల్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జనరల్ బాడీ సమావేశం



మాట్లాడుతున్న కలవల నారాయణ

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథిగా మాజీ జనరల్ మేనేజర్ అండ్ చీఫ్ లైజన్ ఆఫీసర్ కలవల నారాయణ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాడుగుల నర్సింహారావు, కాజీపేట కృష్ణ, శనిగరపు కుమారస్వామి, కలువల చంద్రశేఖర్, మల్లేశ్ బందెల విజేందర్, అంకుస్, పసుల రమేశ్, కిశోర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

చర్ల: మండల కేంద్రానికి చెందిన ఓ చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యం బారిన పడి మృతి చెందగా ఆయన కుటుంబానికి సహచర స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని పూజారిగూడెంకు చెందిన ఏకుల రాంబాబు ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా.. అతని భార్య, పిల్లలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న సహచర మిత్రులు, 1987–88 విద్యాసంవత్సర 10వ తరగతి విద్యార్థులు ఎడారి భూపతి, తోటపల్లి శ్రీనివాసరావు, సాంబమూర్తి, పానుగంటి రాంమోహన్, జీపీ రామారావు, భద్రం, శేషగిరి, ఎడెల్ల గణపతి తదితరులు మృతుడి కుటుంబానికి రూ.60 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఆలయంలో అన్నదానం

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయంలో సాయినాథుడికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. దాతల సహకారంతో ఆలయ కమిటీ వారు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

32 శాతం హర్షణీయం

మణుగూరుటౌన్: సింగరేణి కార్మికుల కష్టాన్ని గుర్తించి ఆర్జించిన రూ.2,222 కోట్ల లాభాల్లో 32శాతం వాటా రూ.711 కోట్లు కార్మికులకు సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షణీయమని టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు అన్నారు. గురువారం పీవీకాలనీలోని జయశంకర్ భవన్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక వర్గానికి కోల్ ఇండియాలో లేనటువంటి అనేక హక్కులు, అభివృద్ధి, సంక్షేమం సాధించామన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, వెంకటేశ్వరరెడ్డి, బానోత్ కృష్ణ, అశోక్, బుర్ర వెంకటేశ్వర్లు, అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, ఫిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను అంగీకరించాలని ఇప్పటికే అంగన్‌వాడీలు, ఆశాలు సమ్మె చేస్తుండగా.. ఆ కోవాలో తాజాగా మధ్యాహ్న భోజన కార్మికులు చేరి తమ నిరసన వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, ఈఎస్ఐ, ఈపీఎఫ్ వంటి ఇతర ప్రభుత్వ సౌకర్యాలు కార్మికుల డిమాండ్లలో ప్రధానమైనవి.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: సమ్మె శిబిరంలో మధ్యాహ్న భోజన వర్కర్లు



భద్రాచలంఅర్బన్: ఆశా కార్యకర్తల సమ్మె ప్రారంభిస్తున్న సీపీఐ పట్టణ కార్యదర్శి స్వామి



దమ్మపేట: నిరవధిక సమ్మెలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు



దుమ్ముగూడెం: సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న కారం పుల్లయ్య



ములకలపల్లి: సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్న కల్లూరి కిషోర్

భద్రయ్య ఆశయాలను కొనసాగించాలి

దుమ్ముగూడెం: మాజీ సర్పంచ్ సోయం భద్రయ్య ఆశయాలను ప్రతి ఒక్క సీపీఎం కార్యకర్తా కొనసాగించాలని సీపీఎం భద్రాచలం నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని భీమవరం గ్రామంలో మాజీ సర్పంచ్ భద్రయ్య ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మారాయిగూడెం సర్పంచ్‌గా భద్రయ్య పనిచేసిన కాలంలో గ్రామపంచాయతీ పరిధిలో అనేక అభివృద్ధి పనులు సాగాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, పార్టీ మండల కమిటీ సభ్యురాలు సోయం నాగమణి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కోశాధికారి సోయం జోగారావు, సీపీఎం నాయకులు నిమ్మల మదు, భద్రయ్య తనయుడు సోయం శేషారావు, జోగారావు, వార్డ్ మెంబర్ సోయం వెంకటరమణ, శాఖ కార్యదర్శి కోడి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేబీస్‌పై అవగాహన

అన్నపురెడ్డిపల్లి: వరల్డ్ రేబీస్ డే సందర్భంగా ఎర్రగుంట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ తన్మయి ప్రజలకు అవగాహన కల్పించారు.

గురువారం పీహెచ్‌సీలో రోగులకు, ప్రజలకు కుక్కకాటు వల్ల వచ్చే వ్యాధి గురించి వైద్యాధికారిణి వివరించారు. పెంపుడు కుక్కలకు విధిగా టీకాలు వేయించాలని, కుక్క కరిస్తే వెంటనే శుభ్రమైన నీటితో గాయాన్ని కడిగి, వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పూలమ్మ, పీహెచ్ఎన్ రాణి, హెచ్ఈఓ కృష్ణయ్య, హెచ్ఎస్ నాగేశ్వరరావు, హెచ్ఈ శారారాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ తన్మయి

విప్ రేగాకు సన్మానం

మణుగూరురూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విప్ రేగా కాంతారావుకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టుకు ఖండన



దమ్మపేటలో ప్రదర్శన నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, నాయకులు

దమ్మపేట: సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ అరెస్టును, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తీవ్రంగా ఖండించారు. కొండా చరణ్‌ను ఉపా, రాజద్రోహం చట్టం కింద అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. గురువారం మండల కేంద్రంలో ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరసన, ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తున్న చరణ్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. చరణ్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు అమర్లపూడి రాము, ఊకే అప్పారావు, ముత్యాలరావు, ఆదినారాయణ, కాంతారావు, సున్నం లక్ష్మి, చెన్నమ్మ పాల్గొన్నారు.

ములకలపల్లి: భద్రాచలం డివిజన్ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా కార్యదర్శి, చర్ల నివాసి భద్రాచలం డివిజన్ కార్యదర్శి చరణ్ అక్రమ అరెస్టును మానవతావాదులందరూ ఖండించాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కల్లూరి కిషోర్ పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు పోతుగంటి లక్ష్మణ్, మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండలకమిటీ సభ్యులు నకిరకంటి నాగేశ్వరరావు, ఛాత్రబోయిన వెంకటేశ్వర్లు, బండారు నాగేంద్రబాబు, యర్రగొర్ల రామారావు, కీసరి గోపాలరావు, పాయం రాజులు, కీసరి శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చర్ల: ఉద్యమకారులపై పోలీసుల నిర్బంధం ఆపాలని, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌పై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులన్నిటినీ ఎత్తి వేయాలని ప్రజాపంథా పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం చర్లలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, ప్రభుత్వ తీరును నిరశిస్తూ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు బోడా సందీప్ మాట్లాడారు. కార్యాక్రమంలో నాయకులు సుజాత, లక్ష్మీ, బాలు తదితరులు పాల్గొన్నారు.